RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 23 శనివారం సంపుటి : 28 సంచిక : 275



2లో

## మాజీ సిఎం జగన్ ను కలిసిన వెన్నా దంపతులు



# అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులు గా కందుల నారాయణరెడ్డి

## - సి యం, డిప్యూటీ సిఎం,స్పీకర్ కు కృతజ్ఞతలు తెలిపిన కందుల

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 22): మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు,అసెంబ్లీ స్పీకర్ సిహెచ్ అయ్యన్నపాత్రుడు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపట్ల పెద్దలు నమ్మకంతో అంచనాల కమిటీ సభ్యులు గా ఇచ్చారని,ఆ నమ్మకం కు విలువ ఇచ్చి అంచనాలకు అనుగుణంగా పని చేస్తానని స్పష్టం చేశారు.

# వ్యక్తి పై గొడ్డలితో దాడి



అగ్ని న్యూస్,పెద్దారవీడు (నవంబర్ 22): పెద్దారవీడు మండలం శివాపురం గ్రామానికి చెందిన వల్లెల ఈశ్వర్ రెడ్డి అనే వ్యక్తిపై గొడ్డలితో దాడికి పాల్పడ్డారు.త్రిపురాంతకం మండలం నడిపాలెం లో పొలం వివాదంలో జరిగిన ఘటన నేపథ్యంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. దాడిలో ఈశ్వర్ రెడ్డి తలకు తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమం గా ఉంది. చికిత్స నిమిత్తం నరసరావు పేట లోని సాయి తిరుమల వైద్యశాల కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్




2లో

# పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు గా ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్, గిద్దలూరు (నవంబర్ 22): ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులుగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ తనపట్ల నమ్మకం ఉంచి, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు గా నియమించిన ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు కి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, స్పీకర్ అయ్యన్నపాత్రుడు కి కృతజ్ఞతలు తెలిపారు.

# సనాతన ధర్మమే ఒక శాస్త్రీయత





(అగ్ని ప్రతినిధి, నెల్లూరు)(నవంబర్ 22): సనాతన ధర్మమే ఒక శాస్త్రీయత అని మన పూర్వీకులు ఆచరించి మనకు నేర్పిన విధానమే సనాతన ధర్మమని సబ్ ఇన్స్పెక్టర్ ఆదిలక్ష్మి అన్నారు. శుక్రవారం నర్రవాడ లోని స్థానిక శ్రీ వెంగమాంబ పేరంటాలు దేవస్థాన కళ్యాణ మండపంలో సమరసత సేవా ఫౌండేషన్ నెల్లూరు, ప్రకాశం జిల్లాల మహిళా కన్వీనర్ శిక్షణ రెండవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిధి విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ఎటువంటి సాంకేతికత, పరికరాలు, యంత్రాలు లేని రోజుల్లో సొరంగాలు, దేవాలయం గోపుర కళా నైపుణ్యం, దేవి దేవతల విగ్రహాల ఆకృతి ఇంత గొప్ప శాస్త్రీయత మనకు మన పూర్వీకులు అందించిన వరం అని,ప్రతి ఒక్కరూ ధర్మాన్ని పాటిస్తూ కుటుంబ సభ్యులకు, సమాజానికి అవగాహన చేయాలని, కట్టు, బొట్టు మన సాంప్రదాయం అని వాటి విశిష్టత తెలియచేశారు.జోనల్ ధర్మప్రచారక్ వెంగల్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ కేంద్రంగా వారం వారం భజన, పౌర్ణమికి సామూహిక హారతి, రెండవ శనివారం సత్సంగము, ఏకాదశికి నగర సంకీర్తన, నెలకు ఒకసారిగ్రామ ధార్మిక సమితి సమావేశాలు జరుపుకోవాలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమన్వయ ప్రముఖ్ కోటంరెడ్డి రాఘవరెడ్డి, జిల్లా సహకన్వీనర్ పోలిశెట్టి బ్రహ్మయ్య, మేకపాటి మాల్యాద్రి, జిల్లా ధర్మ ప్రచారకులు కర్ర భాస్కర్, అవిశినేని రమణయ్య, గొల్ల పోతు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మాజీ సిఎం జగన్ ను కలిసిన వెన్నా దంపతులు

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 22): తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని వైసిపి రాష్ట్ర కార్యదర్శి వెన్నాహనుమారెడ్డి,ఆయన సతీమణి తర్లుపాడు జెడ్పీటీసీ వెన్నా ఇందిర లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మార్కాపురం ప్రాంతంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై వివరించారు. పార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని జగన్ కు హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేయాలని జగన్ మోహన్ రెడ్డి,వెన్నా దంపతులకు సూచించారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 22):మండలం లోని బిరుదులనరవ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న విప్పర్ల రాజశేఖర్ అనే వ్యక్తిని గ్రామీణ ఎస్ఐ అంకమ్మరావు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 30 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా అక్రమ మద్యం అమ్మకాలు చేసినా,నిల్వ ఉంచిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## దోర్నాల లో ఎమ్మెల్యే విరూపాక్షిని కలిసిన వైసిపి నాయకులు



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (నవంబర్ 22) : మండల కేంద్రం పెద్ద దోర్నాల లో శుక్రవారం కర్నూలు జిల్లా ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షిని దోర్నాల మండలంలోని వైసీపీ నాయకులు కలిశారు.అమరావతిలో అసెంబ్లీ సమావేశాలుముగించుకొని తిరుగు ప్రయాణంలో దోర్నాల్లోని వెలుగొండ గెస్ట్ హౌస్ నందు కొంత సమయం విశ్రాంతి కొరకు ఆగటం జరిగింది.దీంతో మండలంలోని నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువాలతో సన్మానించడం జరిగింది. రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై పిచ్చాపాటిగా మాట్లాడడం జరిగింది. కార్యక్రమం అనంతరం దైవ దర్శనార్థం ఆయన శ్రీశైలం వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గంట వెంకటరమణారెడ్డి, వెన్న వెంకటేశ్వరరెడ్డి, మండ్ల రమణ, రావిక్రింది రామారావు, వల్లభనేని పవన్, మొద్దు తిరుపతిరావు, మండ్ల వెంకటేశ్వర్లు, నాగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ ఆర్ ట్రస్ట్ ఆద్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(నవంబర్22): పట్టణంలోని ఉట్ల స్దంభాల వీధిలో నివాసం ఉంటున్న నిరుపేద వృధ్ధురాలుకు యస్ యస్ ఆర్ ట్రస్టు చేయూత అందించింది.ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షులు కంచి బాలసుబ్రమణ్యం మాట్లాడుతు సమాజంలోని నిరుపేద, వితంతు, వికలాంగులకు తమ ట్రస్టు ద్వారా నిత్యం సహాయ సహాకారాలు అంది స్తున్నామని,ప్రతి ఒక్కరు తమవంతుగా అనాధలను, అభాగ్యులను ఆదు కోవాలని కోరారు. నేడు అనేక మంది అనుకొని పరిస్దితుల కారణంగా ఆనాధలుగా మారి కుటుంబం నడవడమే కష్టంగా మారిందని నాలుగు చేతులు కలిస్తే పదిమందికి సహాయ సహాకారాలు అందించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మనం రూరల్ డెవలప్ మెంట్ సోసైటి అధ్యక్షులు సయ్యద్ షాబీర్ హుసేన్, పాత్రికేయ మిత్రులు కుక్కముడి కృపాధానం, బిట్టు పాల్గోన్నారు.

పంతులు
మెన్స్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం



## విద్యార్థులందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి



### - ప్రాథమిక వైద్యాధికారిణి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్. సుమయ

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 22): విద్యార్థులందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ప్రాథమిక వైద్యాధికారిణి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్. సుమయ తెలిపారు. మండలం లోని సంజీవరావుపేట బీసీ బాలుర వసతి గృహంలో శుక్రవారం సంజీవపేట ప్రాథమిక వైద్యాధికారిని సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్. సుమయ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఉన్న 58 మంది విద్యార్థులకు వివిధ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. అనంతరం డాక్టర్ సమయ మాట్లాడుతూ ప్రస్తుతం చలికాలంలో వాతావరణ మార్పుల వలన జలుబ కారణంగా, ముక్కు,గొంతులో వైరస్ ఇన్ఫెక్షన్ చాలా సాధారణం.దీని లక్షణాల గురించి చెప్పాలంటే,ముక్కు కారటం, గొంతు నొప్పి, కఫం, దగ్గు, తుమ్ములు, జ్వరం, అలసట వంటివి కనిపిస్తాయి.జలుబు, దగ్గు, జ్వరాలు బారిన పడుతున్నారని, చలికాలంలో చల్లటి వస్తువులను ఎక్కువగా ఉపయోగించవద్దని ఏమైనా వ్యాధులు సంభవిస్తే వెంటనే సంబంధించిన ఆశా వర్కర్ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులను సంప్రదించాలనిసూచించారు. వైద్య సిబ్బంది బాదరయ్య, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, హాస్టల్ వార్డెన్ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లకు అడ్డం గా ఉన్న చెట్లను తొలగింపు



అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 22): మండల కేంద్రమైన తర్లుపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమీపంలో గల విద్యుత్ వైర్ల పై ఉన్న చెట్ల కొమ్మలను స్థంబాలకు విద్యుత్ వైర్లకు అల్లుకున్న తీగలను తర్లుపాడు లైన్ నాగరాజు తొలగించారు. విద్యుత్ వైర్ల పై ఉన్న చెట్ల వల్ల విద్యుత్ అంతరాయం తో పాటు ప్రమాదం పొంచి ఉందని గ్రహించి న లైన్ మెన్ నాగరాజు విద్యుత్ వైర్ల పై ఉన్న చెట్లను తొలగించారు.

## కొత్తకోట గ్రామంలో నాటు సారాయి బట్టిలపై మెరుపు దాడులు



అగ్ని న్యూస్,గిద్దలూరు(నవంబర్ 22):అసిస్టెంట్ కమిషనర్, ఎన్ఫోర్స్మెంట్, ఒంగోలు వారి ఆదేశాలు మేరకు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ లు నరహరి రావు, రామారావు ఈఎస్టి ఎఫ్ మార్కాపురం ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, వారి వారి సిబ్బందితో కలిసి గిద్దలూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యం.జయరావు వారి సిబ్బంది గిద్దలూరు కొత్తకోట గ్రామ పంచాయతీ పరిధిలో గల అటవీ ప్రాంతంలోని మేదర చెరువు వద్ద నాటు సారాయి తయారు చేయుచున్న ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని అతని వద్ద రెండు లీటర్ల నాటు సారాయి ని స్వాధీనం చేసుకొని, సారాయి తయారీకి ఉపయోగించే 300 లీటర్ల పులిసిన బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగినది. ఈ నాటుసారాయి తయారు చేయడం,అమ్మడం, కలిగి ఉండడం, రవాణా చేయడం ఆంధ్ర ప్రదేశ్ ప్రొహిబిషన్ చట్టం ప్రకారం నేరం కనుక సదరు నాటు సారాయి తయారు చేయుచున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.ప్రజల ప్రాణాలకు ఆరోగ్యానికి హాని కలిగించే నాటు సారా అమ్మే వ్యక్తులు, తయారు చేసే వారి సమాచారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గిద్దలూరు వారికి తెలియజేయాలని కోరారు.




## ప్రగతిశీల ప్రభుత్వాల ఏర్పాటులో యువత పాత్ర కీలకం

### - తహసిల్దార్ కే చిరంజీవి

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 22): ప్రపంచంతో పోటీపడి మన దేశం అభివృద్ధి మార్గంలో పయనించాలంటే అందుకు సామర్థ్యం గల ప్రభుత్వాలను ఎన్నుకోవడం అవసరమని ఈ విషయంలో విద్యావంతులైన యువత పాత్ర కీలకమని మార్కాపురం తహసిల్దార్ కే చిరంజీవి అన్నారు. స్థానిక శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉదయం జరిగిన నూతన ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో తహసిల్దార్ పాల్గొని కీలక ప్రసంగం చేశారు. ఉన్నత వ్యక్తిత్వం గల నాయకులను దేశాభివృద్ధి పట్ల చిత్తశుద్ధి గల నేతలను ఎంపిక చేసుకోవడంలో విద్యావంతులు ఆలోచన శక్తిని ఉపయోగించాలని నిరాశ భావాన్ని విడిచిపెట్టి యువకులు ఎన్నికల ప్రక్రియలో తమ బాధ్యత నిర్వర్తించాలని తహసిల్దార్ కే చిరంజీవి పిలుపు నిచ్చారు. ఉప తహసిల్దార్ ఎం ప్రభావతి మాట్లాడుతూ 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే వారందరికీ ఎన్నికల సంఘం ఓటర్ గుర్తింపు కార్డు మంజూరు చేస్తుందని ఫారం 6 ద్వారా అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన అధ్యక్షతన జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో తహసీల్దార్ కే చిరంజీవి స్ఫూర్తివంతమైన ప్రసంగానికి విద్యార్థులు మంత్రముగ్ధులైనారు. ఒక నిరుపేద కుటుంబం నుండి పట్టుదలతో తహసిల్దార్ స్థాయికి నడిచిన తన జీవన ప్రయాణాన్ని చిరంజీవి విద్యార్థులకు తెలపడం వారిలో స్ఫూర్తి నింపింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె మధుసూదన్ తో పాటు వైస్ ప్రిన్సిపల్ పి శ్రీధర్ కుమార్, ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ కే పవన్ కుమార్, రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం శేషకుమార్, కళాశాల ఆపడం నీకు ఇన్చార్జ్ డాక్టర్ పి ఆర్ కె ప్రసాద్ బి సి డి ఈ కోఆర్డినేటర్ ఎన్వి రాఘవేంద్ర ఇతర అధ్యాపక బృందం తో పాటు ఎన్నికల సిబ్బంది విభాగం, రెవెన్యూ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎన్ సి సి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం




అగ్ని న్యూస్,కొమరోలు (నవంబర్ 22): ఒంగోలు 34 ఆంధ్ర బెటాలియన్ కమాండర్ మోహన్ సాబ్ లెఫ్టినెంట్ కమాండర్ సత్యనారాయణ ఆదేశాల మేరకు ఎన్ సి సి డే సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొమరోలు మైదానంలో యన్సీసి ఆఫీసర్ కదిరెపోగు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అడవి తంగేడు, తురై, బిర్శనం, మరియు కానుగ చెట్లు నాటి యొక్క ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశ్విని కుమార్ బయోలాజికల్ సైన్స్ టీచర్ విశ్వరూప చారి ఫిజిక్స్ టీచర్ రహమత్, ఎన్ సి సి క్యాడేట్స్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



అగ్ని న్యూస్, గిద్దలూరు(నవంబర్ 22):మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి. పిచ్చయ్య ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను పొందారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు ను స్వీకరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక ఎంఆర్సి నందు మండల విద్యాశాఖ అధికారి కే.వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం ఆత్మీయ అభినందన సభ జరిగింది. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ..రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఈ ప్రాంతం వాసికి రావడం ఆనందంగా ఉందని, పిచ్చయ్య సేవలు అభినందనీయమని అన్నారు. మండలం లో పనిచేస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది అవార్డు గ్రహీత అయిన డాక్టర్ మొర్రి.పిచ్చయ్య యొక్క సేవలను ప్రశంసించి దుశ్శాలువ, పూలమాలతో ఘన సన్మానం చేశారు. పిచ్చయ్య మాట్లాడుతూ... విద్యార్థుల విద్యాభివృద్ధికి, హిందీ భాషాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## కోటగడ్డ వీధి సచివాలయంలో నేడు ఎన్ పి సి ఐ ఆధార్ మ్యాపింగ్ కార్యక్రమం



అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 22): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి లో భాగంగా ఇప్పటివరకు ఎన్ పి సీ ఐ మ్యాపింగ్ లో భాగముగా ఇండియన్ పోస్టల్ బ్యాంక్ నందు ఖాతా ఉండి ఆధార్ మ్యాప్ కాకుండా ఉన్న వారికి శనివారం ఉదయం 10 గంటలకు క్లబ్ రోడ్ సచివాలయం, కోటగడ్డ వీధి సచివాలయం నందు పోస్టల్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో ప్రజలకు పోస్టల్ బ్యాంకు ఎకౌంటునకు ఆధార్ మ్యాప్ చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. 18 సంవత్సరాల వయసు దాటిన వారికి పోస్టల్ బ్యాంకు నందు కొత్త అకౌంటు ఓపెన్ చేసి యాక్టివేట్ చేయబడునని తెలిపారు.అకౌంట్ ఓపెన్ చేసికొనుటకు గాను ఆధార్ కార్డు, పాన్ కార్డు లతో హాజరు కావలసినదిగా తెలిపారు. సచివాలయ సిబ్బంది వారి ద్వారా ఇంకను లబ్ధిదారుల యొక్క బ్యాంక్ ఖాతానకు ఆధార్ కార్డు నెంబర్ లింక్ కాకుండా ఉన్న ఎడల వారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మీ బ్యాంకు ఖాతాకు ఆధార్ నెంబర్ లింక్ ను అప్డేట్ చేయించుకొనవలసిందిగా కోరడమైనది.ఎన్ పి సీ ఐ మ్యాపింగ్ ద్వారా అప్డేట్ చేయించుకున్న ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం వారి నుండి వచ్చే పథకాలకు మీ బ్యాంకు ఖాతా నెంబర్ నందు డైరెక్టుగా లబ్ధి చేకూరుటకు అవకాశం కలదని పట్టణ ప్రజలకు తెలిపారు.

## కోటి దీపోత్సవం కార్యక్రమం పై సమీక్ష సమావేశం



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 22): పట్టణం లోని టీ. టీ. డి. కళ్యాణ మండపం నందు 28 వ తేది సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న కోటి దీపోత్సవం కార్యక్రమము పై విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి వీర రావు అధ్యక్షతన నెహ్రూ బజార్ శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో శుక్రవారం సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. కోటి దీపోత్సవం లో శివ భక్తులు తాళ్ళయపాలెం పీఠాధిపతులు శివ స్వామి ,యక్కలి రాఘవులు అంతర్జాతీయ విశ్వ హిందూ పరిషత్ సహకార్య దర్శులు ,ముఖ్య అతిథులు గా హాజరు అవుతారని తెలిపారు. స్వామీజీ వారు కార్తీక దీపోత్సవం విశిష్టత గురించి ఉపన్యసిస్తారని, ఆ రోజు శివ పార్వతులు కు విశిష్ట పూజ కార్యక్రమాలు, భజన ,దీపోత్సవం, నక్షత్ర హారతి , కర్పూర హారతులు వేద పండితుల చే నిర్వహించి ఆ తరువాత తీర్థ ప్రసాదాలు వినియోగం ఉంటుందని విశ్వ హిందూ పరిషత్ గౌరవ అధ్యక్షులు గోపాలుని హరి హర రావు తెలిపినారు. కోటి దీపోత్సవం కార్యక్రమము విశ్వ హిందు పరిషత్, సనాతన హిందూ ధర్మం పరిషత్ సంయుక్తంగా నిర్వహిస్తున్నామని, మార్కాపురం పట్టణం లోని ప్రజలందరూ పాల్గొనాలని విశ్వ హిందు పరిషత్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి వీర రావు కోరారు.సమావేశానికి సనాతన హిందూ ధర్మం పరిషత్ కార్యదర్శి గుంటక సుబ్బ రెడ్డి,కోశాధికారి దేవిశెట్టి శేఖర్ కమిటీ సభ్యులు వూటుకూరి రామకృష్ణ,చిన్న వేంకట రెడ్డి, వేంకట రెడ్డి, గోళ్ళ అపర్ణ, గుంటక వనజాక్షి,దీపోత్సవ ఆర్గనైజర్ రత్నాకర్, పేరం సత్యం, ఇస్కాన్ కన్వీనర్ దశరథ రామిరెడ్డి, వేంకటేశ్వర స్వామి దేవాలయం కార్యదర్శి ఆర్కే జె. నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## సమాజంలో మంచి చెడుల గురించి అవగాహన అవసరం



### - ఎస్ఐ అనిల్ కుమార్

అగ్ని న్యూస్,పెద్దారవీడు (నవంబర్ 22): ప్రస్తుతం సమాజంలో మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన అవసరం అని ఎస్ఐ అనిల్ కుమార్ అన్నారు. ఏది మంచి,ఏది చెడు అనే దానిపై స్పష్టత అవసరం అని అన్నారు. శుక్రవారం పెద్దారవీడు జూనియర్ కాలేజీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు, రహదారి నియమాలు పాటించడం వంటి విషయాలు ప్రస్తావించారు.

## ఓటర్ల చేర్పులు మార్పులపై స్పెషల్ డ్రైవ్



### - తహశీల్దార్ భాగ్యలక్ష్మి

అగ్ని న్యూస్,కొమరోలు(నవంబర్ 22): మండల పరిధిలోని అన్ని పోలింగ్ బూత్ ల వద్ద ఓటర్ల సవరణలు, చేర్పులు, మార్పులు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మండల తహశీల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు. శనివారం, ఆదివారం ఈ కార్యక్రవ ంం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమము ఉంటుంది అని,బియల్వోలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.ఓటర్ల సవరణ లలో అడ్రస్ మార్చుకోవడం, ఫోటో మార్చుకోవడం, చనిపోయిన వారి పేరు తొలగించడం, కుటుంబ సభ్యులందరినీ ఒకే పోలింగ్ స్టేషన్ కు మార్చడం లాంటి సవరణలు ఉంటాయని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తహసిల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు.



# భవన నిర్మాణ దాతలకు ఘన సత్కారం



అగ్ని న్యూస్, పొదిలి (నవంబర్ 22): ఎస్వీకెపి కాలేజ్ ఎదురుగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ భవనం నిర్మాణం కోసం విరాళం అందించిన ఆవుల వెంకట సుబ్బారెడ్డి దంపతుల (ఓబులక్కపల్లె సర్పంచ్) ను సంస్థ ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. విశ్వనాథపురం లోని ఆవుల వెంకట సుబ్బారెడ్డి ఇంటిదగ్గర వారి దంపతులకు సన్మానం చేశారు. అలాగే శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనాలనిఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మువ్వల పార్థసారథి, కల్లం వెంకట సుబ్బారెడ్డి ,యలమందా రెడ్డి, యక్కలి శేషగిరిరావు ,సామంతపూడి నాగేశ్వరరావు, సోమిశెట్టి చిరంజీవి, తానికొండ వెంకట్రావు, రమణయ్య పంతులు, జి.శ్రీను, పైడిమర్రి సతీష్ కుమార్ పొదిలి మానవతా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆ గ్రామానికి ఏమైంది..!



## ఒకవైపు నుసి... మరో వైపు కాలుష్యం..!!

### - గ్రామం ముందా... డంపింగ్ యార్డ్ ముందా...?

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 22):మారుతున్న ఈ ఆధునీకరణ ప్రపంచంలో మంచి రోజులు ఎప్పుడో? మార్కాపురం డంపింగ్ యార్డ్ అధ్వాన్నంగా తయారైంది. ఈ డంపింగ్ యార్డ్ వెదజల్లే దుర్గంధం తో ప్రజలు ఊపిరి పీల్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీని నుంచి వచ్చే పొగ పక్కనే ఉన్న దరిమడుగు గ్రామాన్ని ముంచెత్తింది. ఈ పొగతో ఊపిరి తీసుకో లేని దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ డంపింగ్ యార్డులో వేసే చెత్త వల్ల దుర్గంధం వెదజల్లుతోంది. డంపింగ్ యార్డ్ లోని చెత్తను కాల్చినప్పుడల్లా పక్కనే ఉన్న దరిమడుగు గ్రామంలోని నివాస ప్రాంతానికి ఆ దుర్గంధపు గాలి విపరీతంగా వ్యాపిస్తుంది.తడి చెత్త, పొడి చెత్త ను ఇక్కడ వేరు చేసి, పొడి చెత్తలో రీసైక్లింగ్ కి పనికొచ్చే సీసా లాంటివి విక్రయించాలని, తడి చెత్తను కంపోస్ట్ ఎరువు గా మార్చి విక్రయించాలని అధికారులు సంకల్పించారు. అనంతరం కాలం గడుస్తున్న కొద్దీ డంపింగ్ యార్డ్ లో తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం కాకుండా విచ్చలవిడిగా డంపింగ్ యార్డ్ లో పోస్ట్ కాల్చుతున్నారు. డంపింగ్ యార్డ్ కు ఆనుకుని ఉన్న దరిమడుగు ఆటోనగర్ మీదుగా పెద్ద ఎత్తున పొగ విరజిమ్ముతుంది. కొన్ని సందర్భాల్లో ఈ పొగ దెబ్బకు పక్కనే ఉన్న గ్రామ ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నారు. డంపింగ్ యార్డ్ ను ఇక్కడి నుండి దూరంగా తరలించాలని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. డంపింగ్ యార్డ్ నుండి వచ్చే పొగతో దరిమడుగు గ్రామంలో క్యాన్సర్ తో ఎక్కువ మరణాలు సంభవించాయి. గ్రామస్తులు నరకం అనుభవిస్తున్నామని, వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తగిన చర్యలు చేపట్టి డంపింగ్ యార్డ్ ను వేరే ప్రాంతానికి తరలించి ఆరోగ్యాలు కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# ఆర్టీసీ బస్టాండ్ లో చోరీ







## - బ్యాగ్ లోని లక్షా పదివేలు మాయం

అగ్ని న్యూస్,పొదిలి (నవంబర్ 22): స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో బస్సు ఎక్కేందుకు వచ్చిన ఓ ప్రయాణికుడు బ్యాగులో ఉన్న 1,10,000 రూపాయల నగదును గుర్తు తెలియని వ్యక్తి దొంగతనం చేశాడు.ఇంటికి వెళ్లి చూసే సరికి బ్యాగు లో ఉన్న లక్ష పదివేలు రూపాయలు నగదు కనిపించక పోవడం తో పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేశాడు. ఆర్టీసీ బస్టాండ్ లోని సీసీ కెమెరాలు పరిశీలించిన పోలీస్ సిబ్బంది, దొంగ ఆచూకీ కోసం గాలిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# విద్యుత్ శాఖ అధికారుల వింత పోకడలు..!



సచివాలయం కు వెళ్లే రోడ్డు


బస్టాండ్ కి వెళ్లే రోడ్డు

అగ్ని న్యూస్,పెద్దారవీడు(నవంబర్ 22): మండలం లోని తంగిరాల పల్లి గ్రామంలో గ్రామ సచివాలయం పక్కన గల రోడ్డు మీద విద్యుత్ స్తంభాలు వేసిన ఘనత మండల విద్యుత్ శాఖ అధికారులకు మాత్రమే దక్కుతుంది.గతంలో ఈ రోడ్డు మట్టి రోడ్డు గా ఉండి ప్రస్తుతం ప్రభుత్వం తరఫున సిమెంట్ రోడ్డు మంజూరు అయ్యి మట్టి రోడ్డును చదును చేసి కంకర చిప్స్ వేసి ఉన్నారు. రోడ్డుకు మధ్యలో కరెంటు స్తంభం ఉన్నందున సిమెంటు రోడ్డు వేయుటకు ఇబ్బందిగా మారింది. విద్యుత్ అధికారులు స్పందించి స్తంభమును ఒకవైపు వేయవలసినదిగా ప్రజలు కోరుకుంటున్నారు.



తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

# సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



## సిరి క్షేత్రం

లో పెట్టుబడి తో..

## మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)